ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28.02.2025 సమయం 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. యురోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సా్ల – ఫాండర్ లేయన్ తో ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు.
2. యువజనులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు పిలుపునిచ్చారు.
3. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఎల్లుండి తెలంగాణాలో పర్యటించనున్నారు.
4. 2024-25 సంవత్సరానికి గాను ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ 8.25 శాతం వడ్డీని యధావిధిగా కొనసాగిస్తోంది.

ప్రెసిడెంట్ ఈయు – ఇండియా

యురోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఊర్సా – వోండెర్ లేయన్ తో ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ప్రధానమంత్రి ప్రపంచ సుస్థిరత, శాంతిభద్రతలను పటిష్టం చేయడంలో భారత్ – యూరోపియన్ యూనియన్ లు ఏకాభిప్రాయంతో వున్నాయని అన్నారు. ఇరు దేశాల మధ్య గత రెండు దశాబ్దాలుగా ఇరుపక్షాల మధ్య సహజ సిద్ధంగా వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని అన్నారు. అలాగే ఇరు పక్షాల మధ్య ప్రజాస్వామ్య భావాలపై వున్న బలమైన విశ్వాసం... ప్రపంచ పురోభివృద్ధి కోసం వున్న కట్టుబాటు, భావి తరాల ఉమ్మడి పురోభివృద్ధికి బాటలు వేస్తాయని అన్నారు. రెండు పక్షాల మధ్య వాణిజ్యం, సాంకేతిక, పెట్టుబడి, వినూత్న ఆవిష్కరణలు, పర్యావరణం, దేశ భద్రత, నైపుణ్య బదిలీ తదితర అంశాలకు సంబంధించి ప్రణాళిక సిద్ధమైందని ప్రధానమంత్రి తెలిపారు.

(పిఎమ్. వాయిస్)

ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ, సముద్ర భద్రత, తీవ్రవాద వ్యతిరేక చర్యలు వంటి విషయాలు ఇరు వర్గాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తాయని, ఇండో – పసిఫిక్ మహా సముద్ర కార్యక్రమంలో యూరోపియన్ యూనియన్ చేరబోవడాన్ని ఆహ్వానిస్తున్నామని ప్రధానమంత్రి తెలిపారు. కాగా, యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఊర్సా ఫొండర్ లేయన్ మాట్లాడుతూ... ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్, యూరోపియన్ యూనియన్ ల మధ్య సుహృద్భావ పూర్వక మైత్రి బంధం కొనసాగుతోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో ఇరు పక్షాల మధ్య సంబంధాలు మరింత

పురోభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు పక్షాలు అత్యంత విశ్వాసంతో ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యం కోసం ముందుకు సాగుతాయని ఊర్సా ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్.ఎస్.డి.

TELANGANA-VIGNAN VAIBHAV :

యువజనులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు పిలుపునిచ్చారు. హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో విజ్ఞాన్ వైభవ్ 2025 అనే రెండు రోజుల శాస్త్ర సాంకేతిక ఉత్సవాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి రక్షణ మంత్రి మాట్లాడారు. అంతర్జాతీయంగా పోటీకి దీటుగా నిలవగల అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాలు మన దేశంలో అందుబాటులో ఉన్నాయని, వాటిలో నైపుణ్యం సాధించాలని ఆయన కోరారు. దేశ భద్రత కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకొనేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. శాస్త్ర విజ్ఞానం మానవాళి సర్వతోముఖాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని శాస్త్ర విజ్ఞాన రంగంలో ప్రగతిశీలకమైన అభివృద్ధి అనేది ఆర్థిక పెరుగుదలకు కూడా దోహదం చేస్తుందనీ ఆయన చెప్పారు.

(Bite 1)

కాగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశ భద్రత బాధ్యత యువజనులదేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం రక్షణ రంగంలో అనేక దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన చెప్పారు.

లక్షలమంది ఇంజనీరింగ్ పట్టభద్రులను అమెరికాకి పంపే కంటే రక్షణ రంగం కోసం మరింత మంది ఇంజనీర్లను తయారు చేయడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.

(Bite CM 2)

ఈ కార్యక్రమంలో ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేందుకు సృజనాత్మకత పోషించే పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 30 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఎమ్.ఎస్.ఎల్

ఉపరాష్ట్రపతి విజిట్

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఎల్లుండి తెలంగాణాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతి ఐఐటి హైదరాబాద్ ను సందర్శించి, అధ్యాపకులు, విద్యార్థులతో ముచ్చటిస్తారు. నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొని, అదే రోజు రాత్రికి కొత్త ఢిల్లీ తిరిగి వెళతారు. ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

పిఎన్

**AMIT SHAH-MEETING**

దేశంలోకి రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు ప్రవేశించడానికి, తరువాత వారికి ఆశ్రయం కల్పించడానికి సహాయ పడే మొత్తం వ్యవస్థపై కఠిన చర్య తీసుకోవాలని హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. అక్రమంగా దేశంలో చొరబడే వారి వల్ల జాతీయ భద్రతకు ముప్పు ఉందని, ఈ సమస్యను కఠిన వైఖరితో అణచివేయాలని కోరారు. అమిత్ షా ఈరోజు కొత్త ఢిల్లీలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, రాష్ట్ర హోంమంత్రి అశీష్ సూద్, పోలీస్ కమిషనర్ తదితర సీనియర్

అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఢిల్లీలోని జోడు ఇంజన్ల ప్రభుత్వం అభివృద్ధి కోసం రెట్టింపు వేగంతో కృషి చేసి, సురక్షితమైన ఢిల్లీ కోసం పాటుపడుతుందని హోంమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

ఎన్.ఎస్.డి.

JITENDRA NATIONAL SCIENCE DAY

చంద్రయాన్ – 3, సౌరశక్తి మిషన్, స్పాడెక్స్ మిషన్ ద్వారా ప్రపంచానికి మన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించామని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం మన దేశ కృషిని గుర్తిస్తోందని ఈరోజు జరిగిన భారత ఈయు సమావేశాన్ని ఉదహరిస్తూ చెప్పారు. అంతకుముందు మన దేశానికి ప్రపంచంలో శారీరక చికిత్స, ఆరోగ్య రక్షణ విషయంలో గుర్తింపు లభించలేదని, ఇప్పుడు వ్యాధి నిరోధక ఆరోగ్య రక్షణ విషయంలో ప్రపంచమంతా మన దేశాన్ని గుర్తించిందని జితేందర్ సింగ్ చెప్పారు.

ఎన్.ఎస్.డి.

SHAH-AVALANCHE

ఉత్తరాఖండ్ లోని ఛమోలీ జిల్లాలోని హిమపాతంలో చిక్కుకున్న వారిని కాపాడటానికి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యం యిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ, ఇండో – టిబెటన్ సరిహద్దు పోలీసు డైరెక్టర్ జనరల్, జాతీయ విపత్తు నివారణ దళం డైరెక్టర్ జనరల్ తో మాట్లాడినట్లు సామాజిక మాధ్యమంలో ఆయన పోస్టు చేశారు. రెండు ఎన్.డి.ఆర్.ఎస్ బృందాలు త్వరలో ఘటనాస్థలానికి చేరుకుంటాయని స్థానిక అధికారులు ఇప్పటికే రెస్క్యూ ఆపరేషన్ లో పూర్తిగా

నిమగ్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. మనా-బద్రినాధ్ ల మధ్య ఉన్న సరిహద్దు రోడ్డు సంస్థ బిఆర్ఓ కార్మిక శిబిరానికి చెందిన కంటెయినర్లు, ఒక షెడ్ లో ఉన్న 57 మంది కార్మికులు ఈ హిమపాతంలో చిక్కుకున్నారని భారత సైన్యం తెలియజేసింది.

ఎన్.ఎస్.డి.

ఈపిఎఫ్ఓ

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థకు చెందిన కేంద్ర ట్రస్టీల బోర్డు 2024-25 సంవత్సరానికి గానూ ఈపిఎఫ్ వడ్డీరేట్లపై ప్రకటన చేసింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పై గతంలో ఉన్న 8.25 శాతం వడ్డీ రేటును మార్చబోమని ఈ సంవత్సరం కూడా ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పై అదే వడ్డీరేటు కొనసాగుతుందని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న 7 కోట్ల మంది సబ్ స్క్రైబర్లకు 2022-23లో 8.15 శాతం ఉన్న వడ్డీరేటును 2023-24 సంవత్సరంలో 8.25 శాతానికి పెంచింది. ఈ సంస్థ సిఫారసులను తదుపరి ఆమోదానికై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపిస్తుంది. ప్రభుత్వ ఆమోదం పొందిన తరువాత మాత్రమే ఈ వడ్డీ మొత్తం ఉద్యోగుల భవిష్యనిధి ఖాతాల్లో జమ చేస్తారు. కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్ సూఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ 237వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి, వైస్ ఛైర్మన్ శోభా కరన్ డల్ జి, ఆ శాఖ కార్యదర్శి కోవైస్ ఛైర్ పర్సన్ సుమితా దావ్రా తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్.ఎస్.డి.

క్రికెట్

ఐసిసి ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు లాహోర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్ లో టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ 50 ఓవర్లలో 273 పరుగులకు ఆల్ అవుట్ అయింది.

ఎన్.ఎస్.డి.

**GAURAV** **EP-I**

**28.02.2025**

**REV. EVE PREZ EU - INDIA**

Prime Minister Narendra Modi today held delegation-level talks with the President of the European Commission, Ursula von der Leyen, in New Delhi. **During the talks, both sides committed to deepening engagement in trade, investment, technology and innovation, clean and green energy, connectivity and people-people ties. India and EU set an ambitious agenda for 2025 and beyond.** After the talks, in a joint statement, Prime Minister Narendra Modi said that the two-decade-old strategic partnership between India and the EU is natural and organic. He said that at its core, there is trust, a shared belief in democratic values, and a shared commitment to progress and prosperity. The Prime Minister mentioned that several decisions had been made to elevate and accelerate the partnership between India and the EU. Mr. Modi informed that a blueprint for cooperation on trade, technology, investment, innovation, green growth, security, skilling, and mobility has been prepared.

**(Byte - Narendra Modi)**

In his remarks, the Prime Minister added that to enhance connectivity, concrete steps will be taken to move forward with the India-Middle East-Europe Economic Corridor (IMEC). Mr. Modi expressed confidence that this will prove to be an engine to drive global commerce, sustainable growth, and prosperity.

**(Byte - Narendra Modi)**

On terrorism and cybersecurity, the Prime Minister emphasized that cooperation on cybersecurity, maritime security, and counterterrorism will be advanced. He added that both sides are unanimous on the importance of peace, security, stability, and prosperity in the Indo-Pacific region. Mr. Modi said India welcomes the EU's decision to join the Indo-Pacific Oceans Initiative.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi further said that people-to-people connections are the strongest asset of the India-EU relations. He said there has been a renewed agreement between the two sides regarding increasing academic, research, and industry partnerships. Mr. Modi expressed his belief that India's young talent and Europe's innovation can together create limitless possibilities. He said India welcomes the EU's new visa "cascade"

regime. He added that with this, the mobility of India's talented youth will improve. He said that today both sides have decided to draft a bold and ambitious roadmap for India-EU partnership from 2025 onward, which will be launched during the next India-EU Summit.

**(Byte - Narendra Modi)**

In her remarks, President of the European Commission, Ursula von der Leyen, said that India is a like-minded friend of Europe and both are the two largest democracies in the world. She said that under the leadership of Prime Minister Modi, the relationship has been thriving. India and Europe are bound by shared convictions and values. She added that both sides have agreed to work on a new strategic agenda, which includes working together on economic growth. She also mentioned that Europe is already India's biggest trading partner.

**(Byte - Ursula von der Leyen)**

President von der Leyen arrived in Delhi yesterday for a two-day visit to India, accompanied by 22 EU Commissioners. This is the first-ever visit of the EU College of Commissioners to India and marks the first trip outside Europe for the new College of Commissioners, which took office in December last year. Earlier, the Commissioners of the European Commission traveled to Hyderabad House in New Delhi on a bus powered by hydrogen fuel cell technology. The bus has been developed and operated in collaboration with Tata Motors and Indian Oil Corporation Limited. India and Europe have been strategic partners since 2004, and their bilateral ties have expanded and deepened across a wide range of areas. The ties are multifaceted and cover a broad spectrum of areas, including trade, investment, climate change, and science and technology. The EU is India’s largest trading partner in goods. Bilateral trade has increased by 90 percent in the past decade. There are extensive industry collaborations between Indian and European companies in the renewable and hydrogen sectors. The EU has joined India’s flagship international initiative on solar energy, the International Solar Alliance.

**<><>ANAND/DIPENDRA/ 1613 HRS**

**SINGHAL DP-I**

**28.02.2025**

**JITENDRA NATIONAL SCIENCE DAY**

Science and Technology Minister Dr. Jitendra Singh today highlighted that the country has succeeded in proving its capabilities to the world through missions like Chandrayaan 3, the solar mission, and the recent Space Docking Experiment mission (SpaDeX). The Minister said this while addressing the gathering on the occasion of National Science Day 2025 in New Delhi. The theme of the day is Empowering Indian Youth for Global Leadership in Science and Innovation for Viksit Bharat.

Dr. Singh highlighted that the theme addresses youth empowerment, their capacity building and enabling them for global roles.

**(BYTE-JITENDRA SINGH in MAIL)**

Citing the examples of the India-EU meeting, the Minister asserted that now the world is acknowledging the efforts of India in the field of science and technology. He added that earlier, the country was not recognized globally for its therapeutic and accurate healthcare but is now being considered as a leader of preventive healthcare.

He also highlighted Prime Minister Narendra Modi's appeal in his Mann Ki Baat Programme to celebrate the National Science Day with the same enthusiasm as any other festival. Dr Singh also revealed that in last year's survey featuring the top two per cent scientists of the world, more than five thousand three hundred scientists were Indians.

**BHANU/1312**

**GAURAV::RZ EP-I 28.02.2025**
**INDIA-GDP**

India retains the fastest-growing major economy tag as the country's GDP grew by 6.2 percent in the third quarter of FY25, up from the revised rate of 5.6 percent in the previous quarter. India recorded a GDP growth of 8.6 percent in the third quarter of the last fiscal year. The increase in the third-quarter GDP number was supported by higher rural consumption following a good monsoon and increased government spending. As per the First Revised Estimates released by the Ministry of Statistics and Programme Implementation (MoSPI), real GDP is estimated to grow by 6.5 percent in FY 2024-25, and nominal GDP is expected to witness a growth rate of 9.9 percent in the fiscal year. MoSPI data also highlighted that India’s real GDP grew by 9.2 percent in the financial year 2023-24, the highest annual growth in 12 years, excluding the post-pandemic rebound in FY22. This growth was attributed to double-digit growth in the ‘Manufacturing’ sector (12.3 percent), the ‘Construction’ sector (10.4 percent), and the ‘Financial, Real Estate & Professional Services’ sector (10.3 percent).

**<><><><>**